తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 04
శనివారం
27 డిసెంబర్ 2025
Follow :

## సంక్రాంతి తెలుగు ప్రజలకు ఘనమైన పండుగ



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** తెలుగు వారికి సంక్రాంతి పండుగ ఎంతో గొప్పదని, తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి పండుగను నిర్వహించుకోవడం అలవాయితీగా వస్తుందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జంటసర్కిళ్ళ పరిధిలోని 35 కాలనీలలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలలో భాగంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ప్రతినిధులు పోటీలను నిర్వహిస్తున్న విషయం విధితమే. ఆయా కాలనీలో గెలుపొందిన మహిళలకు ద్వితీయ తృతీయ మరియు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తూ గత కొన్నేళ్లుగా సంక్రాంతి పండుగ సాంప్రదాయాన్ని వైభవంగా ముందుకు తీసుకెళుతున్న విషయాన్ని వారు మీడియాకు వివరించారు. ప్రతియేటా సంక్రాంతి పర్వదినానికి శేరిలింగంపల్లిలో ముత్యాల ముగ్గుల పోటీలలో భాగంగా హాఫీజ్పేట్ విలేజ్ పరిధి మహిళలకు ముగ్గుల పోటీలను ఏర్పాటుచేసి విజేతలైన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, మరియు 5 గురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, విజ్ఞానాన్ని మేళవించే సనాతన సాంప్రదాయమే ఇంటి ముందు ముగ్గులు వేయడం అని అన్నారు. ముగ్గులు అనేక రకాలని, ప్రతిరోజు ఇంటి పరిసరాలను పరిశుభ్ర పరిచి, గోమయంతో కళ్ళాపి చల్లి, బియ్యపు పిండితో రకరకాల రంగవల్లులను కళాత్మకంగా మహిళలు తీర్చిదిద్దడం గొప్ప సంస్కృతి అన్నారు. ధనుర్మాసంలో ముగ్గులలోని బియ్యపు పిండిని తినేందుకు చీమలుచేరి క్రిమి కీటకాలను లోపలికి రాకుండా కాపాడతాయని, గోమయం వలనకూడా విషపూరితమైన కీటకాలు ఇంటి పరిసరాలలోకి రాకుండా ఉండే అవకాశం ఉందన్నారు. వాకిళ్లలో నిత్యం వేసే రంగవల్లులతో పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలకు జరిగే వ్యాయామం వలన అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వైద్య నివేదికలు తెలుపుతున్నాయని వారన్నారు. పట్టణీకరణ నేపథ్యంలో అపార్ట్ మెంట్ కల్చర్ బాగా పెరిగిన తరువాత మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న ప్రస్తుత తరుణంలో మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్తు తరానికి అందించడానికి మరియు మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళా నాయకురాళ్లు ఆశ, రాధ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ పోటీలలో దాదాపు 25 మంది మహిళలు పాల్గొన్నారు.



## శంషాబాద్ జోన్ ఏర్పాటులో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కృషి ప్రశంసనీయం

**రాజేంద్రనగర్,డిసెంబర్26(జనంసాక్షి) :** శంషాబాద్‌ను ప్రత్యేక జోన్‌గా ప్రకటించడంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన కృషి ఎనలేనిదని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా దుర్గానగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు.నాయకులు మాట్లాడుతూ, ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్యేగా ఉండటం శంషాబాద్‌కు అదృష్టమని, ఆయన హయాంలో నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. శంషాబాద్ జోన్ డిమాండ్‌ను జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో బలంగా వినిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి సాధించారని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, ముఖ్యమంత్రి స్పందనతో శంషాబాద్ జోన్‌గా ప్రకటించబడటం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ బెయిల్‌ను రద్దు చేయాలి

### ఉన్నావ్ రేప్ కేసులో బీజేపీ నేతకు బెయిల్ ఇవ్వడాన్ని ఖండిస్తున్నాం
### చైతన్య మహిళా సంఘం ప్రకటన

**హైదరాబాద్ (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉన్నావ్ రేప్ కేసులో ముద్దాయిగా ఉన్న బిజెపి నాయకుడు కులదీప్ సింగ్ సేంగారుకు మంగళవారం ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఇవ్వటాన్ని చైతన్య మహిళా సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. '2017లో ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన ఘటనలో కులదీప్‌పై కేసు నమోదు చేయడానికి బాధితురాలు న్యాయపోరాటం చేయవలసి వచ్చింది. అందుకు కారణం అతను ఎమ్మెల్యే. అధికార యంత్రాంగం బాధితురాలి పక్షాన నిలబడక పోగా న్యాయం కోసం వెళ్ళిన బాధితురాలి తండ్రిని పోలీస్ కస్టడీలో హత్య చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులను తీవ్రంగా బెదిరింపులకు పాల్పడడమే కాకుండా వారు ప్రయాణిస్తున్న కారును యాక్సిడెంట్ చేసి ఇద్దరు కుటుంబ సభ్యులను చంపేశారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అవ్వడమే వలన సుప్రీంకోర్టు స్పందించి కేసును 2019లో విచారణను ఉన్నావ్ నుండి ఢిల్లీ కోర్టుకు బదిలీ చేసింది. అత్యాచారం కేసులో సెంగర్‌కు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ 2019లో ఢిల్లీలోని ట్రయల్ కోర్టు తీర్పు ఇచ్చింది. దానిని హైకోర్టు ప్రస్తుతం సస్పెండ్ చేసింది. బాధితురాలి తండ్రి మరణానికి సంబంధించిన కేసులో పదేళ్ల జైలు శిక్ష పడింది. ఈ కేసులో కూడా బెయిల్ ఇవ్వాలని సింగర్ హైకోర్టులో దరఖాస్తు చేశారు. దీనికి బెయిల్ మంజూరు అయ్యింది. కులదీప్ సింగ్ మహిళను అత్యాచారం చేయడమే కాకుండా అతని తండ్రి మరణానికి కారణం అయినాడు. ఇలాంటి వాడికి బెయిల్ ఇవ్వడం వలన బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉంటుంది. కాబట్టి బెయిల్ ను రద్దుచేసి వెంటనే సెంగార్ ను అరెస్టు చేయాలి' అని చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, రాష్ట్ర కోకన్వీనర్ రాధ, రాష్ట్ర కోకన్వీనర్ శ్రీదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్యాచారాలు చేసిన వారికి బెయిల్ ఇవ్వడమే కాకుండా వారికి సన్మానాలు, సత్కారాలు చేసి అభినందించడం దేశానికి సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఇలాంటి చర్యల ద్వారా బిజెపి తమ పార్టీ సభ్యులను కాపాడుకోవడానికి ఎంతటి దిగజారుడు పనులకైనా సిద్ధపడుతోందని, ఇది ప్రతి ఒక్కరం ఖండించాల్సినటువంటి విషయం అని పేర్కొన్నారు. బాధితురాలికి అండగా ఉండవలసినటువంటి ప్రభుత్వం శిక్షపడిన వారికి బెయిల్ ఇచ్చి బాధితురాలికి ప్రాణహాని కలిగించే పరిస్థితిని ప్రభుత్వమే తీసుకొస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాబట్టి సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పట్టించుకుని బాధితురాలికి న్యాయం చేసి నిష్పక్షపాతంగా వ్యవహరించి సెంగార్ బెయిల్‌ను రద్దు చేసే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## ధరల పెరుగుదలతో హెచ్చిన నేరాలు

### నేర నియంత్రణకు తక్షణ సంస్కరణలు, సామూహిక బాధ్యత అవశ్యం
### డాక్టర్ జితేందర్ రావు తనుగుల స్పష్టం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** బంగారం, వెండి ధరలు నిరంతరంగా పెరుగుతున్న తీరును సమాజంలో పెరుగుతున్న ఒత్తిడితో పోల్చుతూ, పెరుగుతున్న ఆర్థిక భారం కారణంగా నేరాల రేటు కూడా పెరుగుతోందని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీవైజేఎఫ్) అధ్యక్షుడు, ది సౌత్ ఇండియా టైమ్స్ ప్రతినిధి డాక్టర్ జితేందర్ రావు తనుగుల హెచ్చరించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరగడం వంటివి సమాజంలోని బలహీన వర్గాలను నేర కార్యకలాపాల వైపు నెట్టుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రాథమిక అవసరాలు అందుబాటులో లేకపోవడం, ఉద్యోగ అవకాశాలు కొరతగా ఉండడం వల్ల ముఖ్యంగా యువతలో పెరిగే నిరాశ దొంగతనాలు, సైబర్ నేరాలు తదితర అక్రమాలకు దారితీస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. చిన్న నేరాలు నుంచి సంఘటిత నేరాల వరకు పెరుగుదల కనిపించడం సమాజ స్థిరత్వం బలహీనపడుతున్నదానికి స్పష్టమైన సంకేతమని తెలిపారు. న్యాయ వ్యవస్థలో జాప్యం, నైతిక విద్య లోపం, సరైన సామాజిక సహాయ వ్యవస్థలు లేకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తున్నాయని అన్నారు.

**ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలి : టీజేఆర్**

ఉపాధి సృష్టి, ధరల నియంత్రణ, చట్ట అమలు వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్ర దృష్టి సారించాలని డా. జితేందర్ రావు తనుగుల సూచించారు. ఈ సమస్యలను సకాలంలో పరిష్కరించకపోతే తీవ్రమైన శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. "ఆర్థిక అసమతుల్యత మార్కెట్లకే పరిమితం కాదు. అది నేరుగా సమాజం, శాంతిభద్రతలపై ప్రభావం చూపుతుంది" అని పేర్కొంటూ, పెరుగుతున్న నేరాల రేటును నియంత్రించేందుకు తక్షణ సంస్కరణలు సామూహిక బాధ్యత అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు



**శామీర్ పేట్, డిసెంబర్ 26(జనం సాక్షి) :** ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని వారి స్వగృహంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్పల్ జోనల్ కమిషనర్గా రాధికా గుప్తా బాధ్యతలు



ఉప్పల్ డిసెంబర్ 26 (జనంసాక్షి): ఉప్పల్ జోనల్ కమిషనర్గా రాధికా గుప్తా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయంలో అధికారులతో సమావేశమై జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, పారిశుధ్యం, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షించారు. ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రథమ లక్ష్యమని ఆమె తెలిపారు.

## ఆనంద్‌ను కలిసిన సర్పంచ్ మహేందర్



మర్పల్లి డిసెంబర్ 26 (జనంసాక్షి): వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మండలం పరిధిలోని పంచలింగాల సర్పంచ్ మహేందర్ శుక్రవారం ఆయనను కలిశారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, మంగలి రమేష్, శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేష్, మాజీ సర్పంచ్ కుమ్మరి పాండు, పాల్గొన్నారు.

## స్వర్గీయ శైలజకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మర్పల్లి డిసెంబర్ 26 (జనంసాక్షి): స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి కీర్తిశేషులు గడ్డం శైలజా 5వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలను వేసి ఘన నివాళులు అర్పించారు. అంతరం మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ను కార్యకర్తలను ఎంతగానో ఆదరించేదని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం రామేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, సుభాష్ యాదవ్, నాగేష్ దివాకర్, పాండు నాయక్, నర్సింలు యాదవ్, పాల్గొన్నారు.

## శంషాబాద్ జోనల్ కమిషనర్గా కె.చంద్రకళ బాధ్యతల స్వీకరణ

రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్‌ను జీహెచ్ఎంసీ జోన్గా ప్రకటించడంతో శుక్రవారం కె. చంద్రకళ శంషాబాద్ జోనల్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు చేవెళ్ల ఆర్డీవోగా పనిచేసిన ఆమె, జీహెచ్ఎంసీ కార్యాలయంలో రిజిస్టర్లో సంతకం చేసి అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, కార్యాలయ సిబ్బంది శ్రావణి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.రామస్వామి



చేవెళ్ల, డిసెంబరు 26 (జనంసాక్షి): గ్రామ గ్రామాన భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.రామస్వామి అన్నారు. చేవెళ్ల నియోజవర్గంలో సిపిఐ వంద సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని భూపోరాట కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొయినాబాద్ మండల కేంద్రంలో తోల్కట్ట, కేతిరెడ్డిపల్లి గ్రామాలలో సిపిఐ జెండాలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతనలో జరిగిన కార్యక్రమం చేవెళ్లలోని భూ పోరాట కేంద్రంలో శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే.రామస్వామి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా హాజరైనారు. రాష్ట్ర సమితి సభ్యులు కే.రామస్వామి సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఐ పార్టీ తరఫున గెలిచిన వార్డు సభ్యులను వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి మాట్లాడుతూ...100 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటమైన ఘనత సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి పార్టీ ఎర్రజెండా అని భూమి కోసం భక్తి కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసి పార్టీ ఎర్రజెండా అని వారు కొనియాడారు. చేవెళ్ల నియోజవర్గం లోని మైయినాబాద్, చేవెళ్ల,షాబాద్ మండలాలలో నాయకులు సీపీఐ జెండాలను ఘనంగా ఆవిష్కరించారు. వచ్చే నెల 18న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సదస్సు ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ఉన్న సిపిఐ వామపక్ష నాయకులు, కార్యకర్తలు దాదాపు 5 లక్షల మందితో పెద్ద బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు వస్తున్నారని ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శి ఎం.ప్రభు లింగం, సత్యనారాయణ మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న లేబర్ కోడ్ లను పరిశీలించి కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రామ గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బికేఎం జిల్లా అధ్యక్షుడు జే.అంజయ్య, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు గీతా, కార్మికుల నాయకుడు ఎం.సుధాకర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు ఎండి.మక్బూల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మొయినాబాద్ మండల కార్యదర్శి కే.శ్రీనివాస్, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ,షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం, మాజీ కార్యదర్శి నక్క జంగయ్య, సిపిఐ నాయకుడు షాబాద్ నరసయ్య, యాదగిరి, పెంటయ్య, అంజిరెడ్డి, వెంకటయ్య, యాదమ్మ, లలిత, సుగుణమ్మ, శంకర్పల్లి మండలం మహిళా సంఘం నాయకులను రాములమ్మ పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన మంగ్రాస్ పల్లి కాంగ్రెస్ నాయకులు

### నూతన గ్రామపంచాయతీ అభివృద్ధి, రాజకీయ పరిణామాలపై మాట ముచ్చట



బంటారం, డిసెంబర్ 26 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ను బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం నాడు హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు, రాజకీయ క్షేత్రంలో గెలుపు ఓటములు సహజమని ఓడినా గెలిచినా ప్రజలకోసం పని చేస్తు ప్రజల్లో మమేకమై ఉండాలని, బంట్వారం మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీగా ఏర్పాటైన మంగ్రాస్ పల్లికి అన్నివిధాలుగా అండగా ఉంటానని, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలు అందరికి అందేలా గ్రామస్థాయిలో కృషి చేయాలనీ, మొదటి నుండి ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంగ్రాస్ పల్లి సంపూర్ణ మద్దత్తు ఇచ్చేదని మీ గ్రామ ప్రజలపై ప్రత్యేకమైన ప్రేమ ఉందన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి నర్సిములు, హనుమంతు, పంజుగుల బాలయ్య, మల్లేశం, రుకుమోద్దీన్, వడ్ల నర్సిములు, కావలి అనంతి, యువ నాయకులు సాయిని లక్ష్మీకాంత్ రెడ్డి, నాజీమ్, కావాలి జగదీశ్వర్, సాయిని బల్వంత్ రెడ్డి, బేగరి శ్రీనివాస్, కృష్ణ కాంత్, వడ్ల శేఖర్, పంజుగుల నరేందర్, బాల్ రాజు, అంజిలయ్య, బేగరి నరేందర్, పంజుగుల ప్రవీణ్ కుమార్, వడ్ల నగేష్, పీలారం మధు కుమార్, మొద్దుంపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిప్రాయాలను విస్మరించి జీహెచ్ఎంసీ విలీనాలు

### – భారాస

రాజేంద్రనగర్,డిసెంబర్ 26 (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పక్కనపెట్టి, స్థానికుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని 27 అర్బన్ మున్సిపాలిటీలు, 51 గ్రామ పంచాయితీలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ జి.ఓ.లు విడుదల చేయడం సరే అన్న నిర్ణయం కాదని భారాస నాయకులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానికులు టిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన 5935 అభ్యంతరాల్లో మెజారిటీని సరైన కారణాలు చెప్పకుండా తిరస్కరించడంపై ఆగ్రహం వ్యక్తమవుతోందని అన్నారు. చివరకు ఫైనల్ జి.ఓ.ఎంఎస్ 292 ద్వారా హైదరాబాద్‌ను మూడు భాగాలుగా విభజిస్తూ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం దారుణమని బీఆర్ఎస్ స్థానిక నేతలు ఖండిం చారు. ఈ మార్పులతో నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ (127), నెక్నం పూర్ (128) డివిజన్లు గ్రేటర్ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో భాగము వుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుట్టమీద నరేందర్, అందే లక్ష్మణ రావు, విఠల్, మల్లేష్ దస్తగిరి, శ్రీధర్, సుమనళిని, పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆర్టిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



తాండూరు డిసెంబర్ 26(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు (ప్రజా వ్యవహారాలు) సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్టిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వేం నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరి ంచుకొని ఆయన నివాసంలో శ్రీనివాస్ రెడ్డి కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత ఆప్తులుగా, ప్రభుత్వ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న వేం నరేందర్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పాటు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మరియు రాష్ట్ర అభివృద్ధిలో నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆయన కొనియాడారు.

# భారత దేశ గడ్డపైన కమ్యూనిస్టు పార్టీకి ప్రజా ఉద్యమాలకు వందేళ్లు

**డి జి సాయిలు గౌడ్**



**శామీర్ పేట్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** శామీర్ పేట మండల కేంద్రం లోని పెద్దమ్మ కాలనీ ధర్మబిక్షం భవన్ స్థలం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను రాష్ట్ర నాయకులు డి.జి.సాయిలు గౌడ్ ఆవిష్కరించి ప్రజా ఉద్యమాల లో పాలు పంచుకున్న అమరు లను స్మరించుకొని ఉద్య మాభినందనలు తెలియ జేశారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డి. జి. నరేందర్ ప్రసాద్ స్థానిక శాఖ కార్యదర్శి దొంతర పోయిన భూమయ్య, సోగాడ రమేష్, గాయత్రి, వసంత జీవన్, ప్రధాన్, దిగంబర రాజు,పి రాణి లక్ష్మీదేవి స్థానిక కార్మికులు పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమాన్ని పురస్క రించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ గడిచిన వందేళ్లలో ప్రజల జీవన విధి విధానాలపైన అనేక సమస్యల పైన, కార్మిక, కర్షక, అసంఘటిత రంగాల మెరుగైన జీవనం కోసం సుదీర్ఘ పోరాటాలు చేస్తున్న పార్టీగా కొన సాగుతుందన్నారు.ప్రజా స్వామ్యానికి మూల స్తంభాలైన రాజకీయరంగం న్యాయవ్యవస్థ, పోలీసు వ్యవస్థ వార్త పత్రికా రంగాలు ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం పోరాడాల్సిన సందిగ్ధావస్థలో ఉందని డీ.జీ. నరేందర్ ప్రసాద్ పిలుపునిచ్చారు.దేశ ప్రజలకు సంబంధించిన సహజ సంపదను కొల్లగొట్టడం జరుగుతుంది. ప్రజలపై ఆర్థిక భారాలు, బహుళ జాతి కంపెనీలు, కార్పొరేట్ కంపెనీల ద్వారా పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ వైపు నెట్టివేయబడు తున్న సందర్భంలో ఉన్నామని తెలియజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాజకీయ శక్తిగా ఎదగ డానికి కావలసినంత పునాది సిద్ధంగా ఉందని నిరుపేద, మధ్యతరగతి ప్రజల న్యాయమైన హక్కుల సాధన కోసం సంఘటితం అవ్వాలని పిలుపు ఇచ్చారు.

# దుర్వినియోగం అవుతున్న ఉచిత పథకాలు

**ప్రజాభివృద్ధికా, రాజకీయ లాభాలకా?**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికార ప్రతినిధి**

**బొంగు వెంకటేష్ గౌడ్**

**హయత్ నగర్, డిసెంబర్ 26 (జనంసాక్షి):** ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో అధికారంలోకి రావాలనే లక్ష్యంతో చాలా రాజకీయ పార్టీలు ప్రజలకు ఉచిత పథకాలను ప్రకటిస్తున్నాయి. ఉచిత పథకాలు నిజంగా మానవ అభివృద్ధికి, ఆరోగ్యానికి, విద్యకు ఉపయోగపడితే అభ్యంతరం లేదు. కానీ ప్రస్తుతం అమలవుతున్న చాలా ఉచిత పథకాలు లక్ష్యాన్ని దాటి దుర్వినియోగానికి దారితీస్తున్నాయన్నది వాస్తవం.

**ఫ్రీ బస్సు పథకం ? అవసరమా, దుర్వినియోగమా?**

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రకటించిన తరువాత, జిల్లాల్లో నివసిస్తూ స్థానికంగా ఉద్యోగాలు చేసుకుంటున్న మహిళలు తమ పిల్లలు హైదరాబాద్‌లో చదువుకుంటున్నారనే కారణంతో అక్కడికి మకాం మారుస్తున్నారు. రోజూ హైదరాబాద్ నుంచి సమీప జిల్లాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవడం, రాష్ట్రం లోని పుణ్యక్షేత్రాలను దర్శించడానికి ఈ పథకాన్ని వినియోగించుకోవడం పెరిగింది. ఇది ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం మోపుతోంది.

**ఉచిత విద్యుత్ ? వినియోగమా, వృథమా?**

గ్రామాల్లో ఉచిత విద్యుత్ సరఫరా కారణంగా విద్యుత్ బిల్లులు కట్టే పరిస్థితి పూర్తిగా తగ్గిపోయింది. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకం వల్ల కట్టెల పొయ్యి మానేసిన కుటుంబాలు, ఇప్పుడు ఉచిత కరెంటు ఉందన్న కారణంతో ఎలక్ట్రిక్ స్టవ్‌ల వినియోగానికి అలవాటు పడుతున్నారు. వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇప్పటికే కొనసాగుతూనే ఉంది.

**రేషన్, పెన్షన్ల దుర్వినియోగం**

తెల్ల రేషన్ కార్డు పథకం వల్ల చాలామంది పూర్తిగా రేషన్ బియ్యంపైనే ఆధారపడుతున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల వాటిని తినకుండా పశువులకు వేయడం లేదా బ్లాక్ మార్కెట్‌లో అమ్మడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి.

అలాగే విద్యార్థి పెన్షన్ వంటి పథకాలు నిజంగా నిరుపేదలకు అందితే అభ్యంతరం లేదు. కానీ ఆస్తులు, పాస్తులు ఉన్న వ్యవసాయ కుటుంబాల వారు కూడా ఈ పథకాలను పొందుతూ, కొందరు ఈ డబ్బులను వ్యసనాలకు ఖర్చు చేస్తున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది.



**ఉచితాలు ? రాజకీయ ఆయుధమా?**

ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రభుత్వాలు ఉచిత పథకాలను ఆయుధంగా మార్చుకుంటున్నాయి. ఒకసారి ప్రజలు ఉచితాలకు అలవాటు పడితే, తరువాత వచ్చే ప్రభుత్వాలు వాటిని తొలగించడానికి సాహసం చేయలేకపోతున్నాయి. దీని ఫలితంగా ప్రభుత్వాలపై అప్పుల భారం పెరుగుతోంది, పన్నులు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**రాజకీయాల్లో మారుతున్న ధోరణి**

రాజకీయాల్లో రెండు రకాల నాయకులు ఉంటారు.

ఒకరు రాజనీతిజ్ఞులు ? ప్రజల భవిష్యత్తును ఆలోచించే వారు. మరొకరు పక్తు రాజకీయ నాయకులు ? అధికారమే లక్ష్యంగా, డబ్బే గమ్యంగా పనిచేసేవారు. దురదృష్టవశాత్తు రెండో వర్గం పెరుగుతుండగా, మొదటి వర్గం తగ్గిపోతోంది.

**ఉచితాల ప్రభావం ? పనికి వెనుకంజ**

ఉచితాలకు అలవాటు పడిన ప్రజలు పనులు చేయడానికి ముందుకు రావడం తగ్గుతోంది. గ్రామాల్లో లేబర్ దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీని ప్రభావం వ్యవసాయ ఉత్పత్తి మీద కూడా పడుతోంది.

**ఉచిత పథకాల లాభాలు కూడా ఉన్నాయి**

అయితే అన్ని ఉచిత పథకాలు తప్పు అని చెప్పలేం. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వల్ల పాఠశాల హాజరు పెరుగుతోంది. కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వల్ల మానవ వనరులు అభివృద్ధి చెందుతున్నాయి. ఆరోగ్య రంగంలో పెట్టే ఖర్చు ప్రజలకు నిజమైన మేలు చేస్తోంది. ఉచిత పథకాలు అర్హులకు మాత్రమే అందేలా ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలి. అనర్హులను వడపోసి తొలగించాలి. లేకపోతే ఉచితాలు ప్రజాభివృద్ధికి కాకుండా, ప్రజలను మరింత ఆధారపడే స్థితికి నెట్టే ప్రమాదం ఉందని అన్నారు.

# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు మృతి, పలువురికి గాయాలు**



**రాజేంద్రనగర్, డిసెంబర్26(జనంసాక్షి):** శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓఆర్ఆర్ పెద్దగోల్కొండ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం సంగారెడ్డి నుంచి కడ్తాల్‌లోని పాత్రీజీ ధ్యాన కేంద్రానికి వెళ్తున్న టయోటా క్వాలిస్ ఎపి28 ఆర్ 2727 వాహనం అధిక వేగంతో నిర్లక్ష్యంగా నడిపిన కారణంగా డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కోతగాడి శిరీష (31) వాహనం నుంచి కింద పడిపోవడంతో తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె కుమార్తె సృజన (10)తో పాటు మరో నలుగురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కాగా, వారిని 108 అంబులెన్స్ ద్వారా శంషాబాద్‌లోని ఆర్కన్ హాస్పిటల్‌కు తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పూడూరు-కిష్టాపూర్ పేరుతో డివిజన్ ఏర్పాటు హర్షణీయం

**న్యాయవాది మహేందర్ దుందిగళ్ల**



**మేడ్చల్ (జనంసాక్షి):** ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనం అయిన పూడూరు గ్రామం వార్డుల పునర్విభజనలో భాగంగా కొత్తగా కిష్టాపూర్ డివిజన్ ఏర్పాటు చేస్తూ పూడూరు గ్రామాన్ని కిష్టాపూర్‌లో కలిపారు. దీన్ని వ్యతి రేకిస్తూ గ్రామ ప్రజలు, ఇతర వివిధ పార్టీల నాయకులు కలిసి జీహెచ్ఎంసీ అధికారులకు, ఇతర నాయకుల కు ఫిర్యాదులు, వినతులు సమర్పిం చగా చివరకు ప్రభుత్వం పూడూరు - కిష్టాపూర్ డివిజన్ గా మారు స్తూ జీవో జారీ చేసింది. పూడూరులో వార్డు ఆఫిసుకు కావలసి న సౌకార్యాలు ఉన్నాయాని ఆయన పేర్కొన్నారు. 298 పూడుర్- కిష్టాపూర్ డివిజన్ గా మార్చినందుకు ప్రభుత్వనికి, అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు..

# నేటి కలెక్టరేట్ జర్నలిస్టుల ధర్నా జయప్రదం చేయండి

**అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలి**

**ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 26 (జనంసాక్షి) :** జర్నలిస్టుల అక్రిడిటేషన్ జీవో 252ను సవరించాలని కోరుతూ టియు డబ్ల్యూ జే - హెచ్,143 పిలుపు మేరకు ఈనెల 27న చేపట్టనున్న రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా జయప్రదం చేయాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టి యు డబ్ల్యూ జే - హెచ్,143 అధ్యక్షులు సూరమోని సత్యనారాయణ కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం ఉదయం 9:30 గంటల వరకు జర్నలిస్టులందరూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం నూతనంగా జారీ చే సిన జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో 252ను నిరసిస్తూ ధర్నా చేపడం జరుగుతుందన్నారు. అర్హులైనజర్నలి స్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టుల జనీగ్ సైరన్ పేరిట చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని జర్నలి స్టులను కోరారు.రాష్ట్ర రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, తెలిపారు.

# మా గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలి

**ఎమ్మెల్యే కసిరెడ్డి,కి వినతి పత్రం సమర్పించిన సర్పంచ్ కడారి రామకృష్ణ యాదవ్**



**తలకొండపల్లి డిసెంబర్ 26 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్న పల్లి గ్రామానికి బీటీ రోడ్డు లేక ప్రజలు,వాహనదారులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సర్పంచ్ కడారి రామకృష్ణ యాదవ్ అన్నారు.బీటీ రోడ్డు నిర్మాణానికై గ్రామ నాయకులతో కలిసి శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,నీ వారి నివాసంలో కలిసి బీటీ రోడ్డు మంజూరు చేసి నిర్మించాలని పత్రం సమర్పించారు.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి బిటి రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత మంత్రి,కి పంపించి మంజూరు అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి రామకృష్ణ యాదవ్,ఉపసర్పంచ్ నూనె రాఘవేంద్ర యాదవ్,గ్రామ యువ నాయకులు బండారి అంజనేయులు, నూనె రమేష్,బండారి అనిల్, పాల్గొన్నారు.

# నాడు కాంగ్రెస్ కంచుకోట వీరన్నపేట్

- నేడు కనుమరుగవుతున్న కాంగ్రెస్
- నాయకుల మధ్య వాగ్వాదాలే దీనికి కారణం
- కంచుకోటను బద్దలు కొట్టిన బి ఆర్ఎస్

**జిల్లేడు చౌదరి గూడ (జనంసాక్షి):** ఒకప్పటి ఉమ్మడి మండలం కొందుర్గు లోకాంగ్రెస్ కంచు కోటగా వీరన్న పేట గ్రామం పేరుగాంచింది నేడు పూర్తిగా బిఆర్ఎస్ కంచుకోటగా మారిం ది. నేతల మధ్య విభేదాలు ఏర్పడి కాంగ్రెస్ పార్టీని పూర్తిగా కను మరుగు చేశారు.వారు ఇప్పుడు ఏపార్టీలో ఉంటున్నారో అర్తంకాని పరిస్థితి ఎదురైంది. పంతాలకు పోయి పూర్తిగా పార్టీని చిన్న భిన్నం చేశా రని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన, నియోజ కవర్గ ం లోఎమ్మెల్యే గెలుపొందిన ఈ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ కి గడ్డు పరిస్థితి ఎదురైందని కార్యకర్తలు అసహనంవ్యక్తపారస్తున్నారు. ఈ గ్రామం లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలను ఎమ్మెల్యే పట్టించుకుంటారా అని చూడాలి.

## ఆడబిడ్డ పెళ్లికి అండగా రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి



**మర్పల్లి డిసెంబర్ 26 (జనంసాక్షి):** ఆడబిడ్డ పెండ్లికి అండగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ మర్పల్లి మండలం అధ్యక్షు లు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మర్పల్లి మండల పరిధిలోని రావులపల్లి గ్రామ సర్ప ంచిగా పోటీ చేసిన శ్రీకాంత్ రెడ్డి నేను గెలుపొందిన వెంటనే గ్రామం లోని ప్రతి ఆడబిడ్డ పెండ్లికి 16000/- రూపాయలు పెండ్లి కానుకగా అంది స్తానని హామీ ఇచ్చి, గ్రామ సర్పంచ్ గా గెలుపొందాడు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ప్రతి పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### మోరంగపల్లి గ్రామ సర్పంచ్ ఎస్ అరుణ బిచ్చయ్య



**మోమిన్‌పేట డిసెంబర్ 26 ( జనంసాక్షి) :** గ్రామంలో ప్రతి ఒక్క పండుగలు మత సామరస్యంగా ప్రశాంతంగా జరుపుకున్నప్పుడే గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని మోరంగపల్లి గ్రామ సర్పంచ్ ఎస్ అరుణ బిచ్చయ్య లు పేర్కొన్నారు గురువారం రాత్రి క్రిస్టమస్ పండుగ పురస్కరించుకొని ఆలయంలో సర్పంచ్ దంపతులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుమ్మరి గూడెం కృష్ణ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాజీ సర్పంచులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న యాతాకుల అశోక్



**ధర్మపురి, డిసెంబర్ 26 :** ప్రాంతీయ పత్రికల సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్ కుటుంబ సమేతంగా ధర్మపురికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో పవిత్ర స్నానం ఆచరించిన అనంతరం, ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారి సన్నిధిలో శాంతి, సౌఖ్యాలు, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు యాతాకుల అశోక్ కుటుంబ సభ్యులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ సందర్భంగా యాతాకుల అశోక్ మాట్లాడుతూ, ధర్మపురి క్షేత్రం ఆధ్యాత్మిక ప్రశాంతతకు ప్రతీకగా నిలుస్తోందని, గోదావరి నది స్నానం అనంతరం స్వామివారి దర్శనం చేయడం ఎంతో ఆనందం, ఆత్మసాంత్వనను కలిగించిందన్నారు. సమాజ హితానికి, చిన్న ప్రాంతీయ పత్రికల, అభివృద్ధికి స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. ధర్మపురి పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది.

## ధన్నారంలో నీటి సమస్య తీర్చిన సాయి చరణ్ రెడ్డి



**వికారాబాద్ డిసెంబర్ 26, (జనంసాక్షి):** వికారాబాద్ మున్సిపల్ 2వ వార్డు ధన్నారం లో బోర్ మోటార్ పాడైపోయి ఎన్ని రోజులు అయినా పట్టించుకోని అధికారుల తీరుకు విసుగు చెంది, ప్రజల కష్టాలు చూడలేక చివరికి పాత మోటార్ కాలిపోవడం వలన నా గ్రామస్తులకు ఇబ్బంది కలుగుతుంది అని గ్రామస్థుల దాహార్తిని తీర్చడానికి కొత్త మోటార్ తెచ్చి నీటి సమస్య తీర్చిన యువ నాయకుడు చిట్యాల సాయి చరణ్ రెడ్డి, అదేవిదంగా మైసమ్మ ఆలయం వద్ద కూడా నీటి సమస్య వుంది అని తెలుసుకొని అక్కడ కూడా మెకానిక్ ను పిలిపించి రిపేర్ చేయించి అక్కడి నీటి సమస్య ను కుడా తీర్చడం జరిగింది, సాయి చరణ్ రెడ్డి సేవలకు ధన్నారం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



**మోమిన్ పేట డిసెంబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి అనాథ విద్యార్థులకు పండ్లు నోటు పుస్తకాలు అనాధ విద్యార్థులకు అందజేశారు.

# బీసీలకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ

**బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్‌పై జరిగిన దాడి పట్ల ఖండన : టీఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నల్గొండ బీజేపీ కార్యాలయంలో బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఆర్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఎదుగుదలను సహించలేకనే ఆయనపై అగ్రవర్ణ నాయకులు దాడికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రంలో బీసీలలో చైతన్యం వచ్చిందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో పోటీ చేసి అగ్రకుల నాయకులపై గెలుపొందారని అన్నారు. రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు ఏకమై అగ్రకుల నాయకులను ఓడించాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బీసీలదే రాజ్యాధికారమని తెలిపారు. బహుజన వర్గాలపై జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా బహుజన వర్గాల నాయకులు ఏకం కావాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. బీసీలకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో టీఆర్పీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, మాజీ కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్, ఆత్మకూర్ (ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య, బోడపట్ల మధు, బాల్మీకి దీపంమాల, వర్రె కవిత, లింగాల సైదులు, ఆరాల రమేష్, సేవ్యా నాయక్, జానయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి అంశాలపై సీఎం ప్రధాన సలహాదారుని కలిసిన చేవెళ్ళ ఎమ్మెల్యే



**చేవెళ్ల, డిసెంబర్ 26 (జనంసాక్షి)** చేవెళ్ల నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరిత పరిష్కారానికి కృషి చేస్తున్నాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో చేవెళ్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గ ప్రగతికి అవసరమైన అంశాలపై ప్రభుత్వ సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి చర్చించిన సమస్యల పరిష్కారానికి సహ కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి సహా పలువురు నాయకులు, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రమేష్‌కు మాతృవియోగం



**మొయినాబాద్ డిసెంబర్ 26 (జనంసాక్షి) :** కేతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గోటికే రమేష్ తల్లి గోటికే రాములమ్మ ( 92) అనారోగ్యంతో మృతి చెందారు మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మండల నాయకుడు గోటిక రమేష్ తల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె అంత్యక్రియలు శుక్రవారం కేతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం. గ్రామ సర్పంచ్ గొడుగు యాదయ్య. మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దా రెడ్డి వెంకటరెడ్డి. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దారెడ్డి కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ మోతుపల్లి కృష్ణారెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు దా రెడ్డి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొని ఆమె భౌతిక గా యానికి నివాళు లర్పించారు అనంతరం జరిగిన అంతక్రియలో పాల్గొని ఆమె కేతిరెడ్డిపల్లి గ్రామంలో అందరితో కలిసి ఉండేదని గుర్తు చేశారు డ్వాక్రా సంఘాల లీడర్గా పనిచే చేసిందని గుర్తు చేసుకున్నారు. మాజీ సర్పంచ్ తల్లి మృతి చెందడంతో గ్రామస్తులు వివిధ ప్రాంతాల నుంచి ఫ్రెండ్స్ బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘన నివాళులర్పించారు.

## సుల్తాన్ పల్లి గ్రామంను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

### సర్పంచ్ ఎల్గని ప్రభాకర్ గౌడ్



**రాజేంద్రనగర్, డిసెంబర్26 (జనం సాక్షి) :** సుల్తాన్ పల్లి గ్రామంను ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతన సర్పంచ్ ఎల్లని ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్ పల్లి గ్రామంలోని 5వ, 6వ వార్డుల్లో సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, 5వ వార్డు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్, 6వ వార్డు సభ్యులు తెరుపల్లి స్వప్న సిద్దయ్య, వార్డు సభ్యులు బ్యాగరీ జగన్‌తో పాటు జనార్దన్, మైలారం అశోక్, రాజు, నీరటి సిద్దు, సుధాకర్, యాటకారి నరేందర్, క్యామ సాయి, మైలారం కరుణాకర్ (చింటూ) తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచార జాతులు, నిరాశ్రయుల కుటుంబాల చిన్నారులకు బహుమతులు, వివిధ రకాల తినుబండారాలు, ఆటవస్తువులను అందించి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశాము. ఆటవస్తువులు, బహుమతులు, వివిధరకాల తినుబండారాలను చూసి ఆ చిన్నారుల ఆనందానికి హద్దే లేనంతగా ఉత్సహాన్ని పొందడం చూసిన వారి తల్లిదండ్రులు మా పిల్లలలో చాల ఆనందాన్ని నింపారని స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని తదితరులు పాల్గొన్నారు





